

## క్యాలెండర్ ఆవిష్కరణ

ఎమ్ చంద్రశేఖర్ రావు(ఎమ్‌సీఆర్) ప్రజాసేవ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్‌సీఆర్ ప్రజాసేవ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. – అడ్డగుట్ట, జనవరి 1



## సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

వారాసిగూడ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను సోమవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు.వారాసిగూడ రోడ్డు నంబర్ 5లోని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం నాయకులు యాదగిరి,అంబాల రాజేశ్వర్‌రావులు ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. –సికింద్రాబాద్,జనవరి1



## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అయ్యప్ప మాల ధరించిన స్వాములకు నిర్వాహకుడు వెంకటేశ్వర్‌రావు(కిరణ్) ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం నుంచి ఈ నెల *11* వరకు సీతాఫల్ మండి దత్తాత్రేయ ఆలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. –సికింద్రాబాద్

## సంద శ్రీదేవికి ఓయూ డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 1: ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో సంద శ్రీదేవి డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ సంపత్‌కుమార్ పర్యవేక్షణలో 'బ్యారియర్స్ టు కెరియర్ అడ్వాన్స్‌మెంట్ ఫర్ వుమెన్ ఇన్ ఐటీ ఇండస్ట్రీస్ – ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ కంపెనీస్ ఇన్ తెలంగాణ'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి శ్రీదేవి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.






సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ కంది శైలజ, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు –ఉస్మానియా వర్సిటీ, జనవరి 1

## శుభాకాంక్షలు



మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్

# భక్తులతో ఆలయాలు కిటకిట

### పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మారేడ్‌పల్లి/సికింద్రాబాద్/ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 1: కంటోన్మెంట్‌లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాత సంవత్సరానికి 2023కు వీడ్కోలు పలుకుతూ..2024 సంవత్సరానికి స్వాగతం పలికారు. నగర ప్రజలు రాత్రి 12 గంటలు దాటిన తరువాత కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. 2024లో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ.. తమకు ఇష్టమైన ఆలయాల్లో పూజలు చేశారు.

**పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు..**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దీంతో పలు ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. సికింద్రాబాద్ గణపతి ఆలయం, రెజిమెంటల్‌బజార్‌లోని సంతోషి మాత, శ్రీ పాండు రంగ విఠలేశ్వర స్వామి, శివాజీనగర్‌లోని పెరుమాళ్ వేంకటేశ్వర స్వామి, మారేడ్‌పల్లిలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ నాయకులు, ముప్పిడి మధుకర్, పాలక మండలి సభ్యులు చొల్లేటి రమేష్, భాస్కర్, నర్సింహ, ఆలయ ప్రధాన అర్చకులు టి. రాజేశ్వర శర్మలు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

**సికింద్రాబాద్ పరిధిలో..**

నూతన సంవత్సర వేడుకలను సికింద్రాబాద్ పరిధిలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

**భక్తులతో ఆలయాలు కిటకిట**

సోమవారం ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.భక్తులు తమ ఇండ్ల వద్ద ఉన్న ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**చిలకలగూడలో..**

సీతాఫల్‌మండి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బండి అభిషేక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయిమధుకర్,రవి పాల్గొన్నారు.

**మహాచండీ హోమంలో..**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తార్నాక డివిజన్ హనుమాన్‌నగర్‌లోని నల్లపోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో గణపతి హోమం, మహా చండీ హోమం కార్యక్రమాలను నిర్వహించారు. దీనికి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



భక్తులతో కిటకిటలాడుతున్న సికింద్రాబాద్‌లోని గణేష్ దేవాలయం



సికింద్రాబాద్‌లోని ఓ చర్చిలో..



మహాచండీ హోమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి దంపతులు









దక్షిణ మధ్య రైల్వే ఇంజినీర్స్ అసోసియేషన్ (ఎస్‌సీఆర్‌ఈఏ) ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రైల్‌నిలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 1:



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి డాక్టర్ నవాబ్ షేక్ ఇబ్రహీం –ఖైరతాబాద్



నాంపల్లి ఎగ్జిబిషన్‌కు వచ్చే వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వినియోగదారుల హక్కుల సంస్థ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్ సొసైటీ సెక్రటరీ బి. హనుమంత్‌రావుకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.– మారేడ్‌పల్లి